# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 210 | వరంగల్ | ఆదివారం, 10 మే 2026 | పేజీలు : 02


## ఆలయానికి ఏసీని బహుకరించిన భక్తుడు

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తుడు ఏసీ ని సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొడకండ్ల మండల కేంద్రం చెందిన వలబోజు ఉపేంద్ర చారిఅరుణ దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా రూ.50 వేల విలువైన ఏసీ ని దేవాలయంలోని చండీక అమ్మవారి ఆలయానికి అందజేసినట్లు ఈవో తెలిపారు.




# విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**జనగామ, పాలకుర్తి వాణి:** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 11 నుంచి 17 వరకు నిర్వహించే విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ, జనగణన స్వీయ విధానం, ఫార్మర్ రిజిస్ట్రీ, తదితర అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాదు నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి, సమీక్షించారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. అగ్రి స్టాక్ - ఫార్మర్స్ రిజిస్ట్రీ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇంకా నమోదు చేయించుకోని రైతులు త్వరితగతిన తమ వివరాలను నమోదు చేసుకునేలా చూడాలని సూచించారు. వీసిలో జెడ్పీ సీఈవో, ఇంచార్జి డిఆర్డిఓ రంగా రావు, అదనపు డీఆర్డీఓ నూరుద్దీన్, సీపీఓ చిన కోట్యా నాయక్, డీఎంఓ రామకృష్ణ, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## మహబూబాబాద్ జిల్లాలో
# భారీ అగ్నిప్రమాదం

### ఫైర్ సిబ్బంది చేరుకోలేక రూ.50 వేల ఆస్తి నష్టం

**మహబూబాబాద్, పాలకుర్తి వాణి:** మహబూబాబాద్ జిల్లా పరిధిలోని శనిగాపురం బోడ తండాలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. తండాకు చెందిన గుగులోతు మన్సూర్ అనే వ్యక్తి ఇంటి ముందు నిప్పు అంటించడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. అగ్నిప్రమాదం తీవ్రరూపం దాల్చడంతో ఇంటి ముందు నిల్వ ఉంచిన సుమారు ఐదు ట్రాక్టర్ల పొయ్యిల కర్రలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో దాదాపు రూ.50 వేల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు స్థానికులు తెలిపారు. తండాకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకోలేకపోయారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో స్థానికులే స్వయంగా మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సేవలు అందేలా రోడ్డు సౌకర్యాలు కల్పించాలని తండా వాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745







Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341